# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం 26 | జనవరి, 2026 | పేజీలు :06


## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో అక్రమాల విషయంపై స్పందించిన అధికారులు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ;** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం మర్రిగూడెం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతి అక్రమాలపై వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా కల్కెర్ అద్వైత్‌కుమార్ సింగ్ విచారణలకు చేపట్టారు.విచారణాధాకారి సహకార శాఖ సీనియర్ ఇన్సెక్టర్ శ్రీనివాస్‌రావు ను నియమించగా శనివారం శ్రీనివాస్ రావు క్షేత్రస్థాలో పర్యటించి రైతుల వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మర్రిగూడెం మహాదేవుని గూడెం తదితర గ్రామాలకు చెందిన ఆదివాసి రైతులు విచారణాధికారి ఈ కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై పూస గుచ్చినట్లు వివరించారు. రైతులు ఆరోపించినట్లుగా అక్రమాలు జరిగాయో లేదో తెలుసుకోవడానికి గాను కొనుగోలు కేంద్ర నిర్వహకుడి నుంచి మొక్కజోన్నుల కోనుగోలుకి సంబందించిన రికార్డులను స్వాదీనం చేససుకొని వాటిని పోగుళ్లపల్లి పిఏసిఎస్ కు తరలించి రైతులు ఆరోపించిన విధంగా అక్రమాలు జరిగాయో తేదో పరిశీలంచగా విస్తూపోయే వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు రైతులు ఆరోపిస్తున్నట్లుగా సదరు కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు తన నమ్మకస్తుల పేరుమీద రైతులు వద్ద నుంచి అక్రమంగా తూకం వేసిన మొక్కజెన్నల ను వివిధ వ్యక్తుల పేరుమీద ట్రాక్ షీట్లలో నమోదు చేసినట్లు గా విచారణాధాకారి గుర్తించి నట్లుగా తెలిసింది.సదరు కొనుగోలు కేంద్ర నిర్వహకుడి సోదురుడి పేరుమీద 286 బస్తాలను అక్రమంగా నమోదు చేసినట్లు విచారణాధికారి గుర్తించిన్నట్లు తెలిసింది. ఇవే కాకుండా ఇప్పటి వరకు జరిగిన విచారణలో సుమారు 800 పైచిలుకు మేర అక్రమంగా నిర్వహకుడు టన అనుయాయుల పేరుమీద ట్రక్ షీట్లలో నమొదు ను వారి ఖాతాల్లో కి కోనుగోలు కేంద్ర నిర్వహకుడు మళ్ళించినట్లు విచారణాధికారి గుర్తించారని తెలియ వచ్చింది. అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతాం మర్రిగూడెం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతకలపై రైతులు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్‌కు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వమన్నారు.తమశాఖ ఉన్నంతధికారి ఆదేశం మేరకు తాను గత రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల వద్ద నుంచి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు స్వ్కరించామని రికార్డులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమగ్రమైన నివేదికని త్వరలో జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని విచారణాధాకారి శ్రీనివాస్‌రావు తెలిపారు. తాము పూర్తి పరదర్శకంగా విచారణ జరుపుతున్నట్లు విచారణలో ఆక్రమాలు జరిగినట్లు తెలీతే సదరు నిర్వహకుడి నుంచి రైతులకు చెందాలిసిన సోమ్మును వారికి ఇప్పించడంతో పాలు మరో సారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో పోగుళ్ళపల్లి పిఏసిఎస్ సిఇఓలు పెద్ద వెంకన్న చిన్న వెంకన్న లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడి చేతిలో ఓటు వజ్రాయుధం

**ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది ఓటు హక్కు: కలెక్టర్ రాహుల్ శర్మ**

***ఘనంగా ఓటర్ దినోత్సవ వేడుకలు**

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**ఓటు అనేది సామాన్యుని చేతిలో వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఐడీఓసీ కార్యాల య సమావేశపు హాలులో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. ఓటు అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయగలరని పేర్కొన్నారు. యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్తగా నమోదైన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు, సీనియర్ సిటీజన్ ఓటరులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన బిఎల్ఓ, సూపర్ వైజర్లు చేంజ్, ఆపరేటర్లుకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఓటరు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అనంతరం ఓటు హక్కు నమోదు, వినియోగంపై ప్రతిజ్ఞ చేపించారు. తదుపరి విద్యార్థులచే ఓటు హక్కు అవగహనపై సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ వేడుకలను అధికారులు అందరూ హాజరై పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై రెవెన్యూ, విద్యా, సమాచార అధికారులతో చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 26 2026 ఉదయం 9 గంటలకు జిల్లాలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, అనధి కారులు, ప్రజలు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమాలు మినిట్ టు మినిట్ జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ రాజేందర్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## కవరేజ్‌కు వెళ్ళాలంటే కష్టమే....




### రిపోర్టర్లకు ప్రభుత్వం ఇచ్చిన బస్సుపాసులు చెల్లవా?

### ఆర్‌టిసి అధికారులు ఇష్టారాజ్యం...

**ప్రజాపక్షం/ములుగు:**ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరకు దేశం నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వచ్చే భక్తులను కవరేజ్ కొరకు జిల్లాలో ఉన్న రిపోర్టర్లు జాతరకు ఆర్‌టిసి బస్సుల్లో పోతుంటారు. కానీ మేడారం సందర్భంగా ఆర్‌టిసి అధికారుల ఇష్టారాజ్యం వలన ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు పాసులు చెల్లవని వాపోతున్నారు. నర్సంపేట డిపోకు చెందిన టిఎస్080 జడ్0110 బస్సులో పస్రా నుండి మేడారం వార్తల కవరేజ్ కోసం ప్రయాణిస్తున్న జర్నలిస్టు కండక్టర్ శ్రీకాంత్‌కు ప్రభుత్వం ఇచ్చిన బస్ పాస్ చూపించినా కూడా ఇది చెల్లదని మేడారం జాతరకు వచ్చే వారు డబ్బులు చెల్లించి టికెట్ తీసుకోవాలని కండక్టర్ శ్రీకాంత్ రూల్స్ మారాయని సదరు జర్నలిస్టుకు తెలుపగా వెంటనే జర్నలిస్టు టికెట్ తీసుకొని ప్రయాణం సాగించారు. మేడారం జాతర సందర్భంగా జర్నలిస్టులకు బస్సులలో ప్రయాణం చేయాలంటే భయంగా ఉందని, ప్రభుత్వం ఇచ్చిన పాసులు ఎందుకు చెల్లవని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సదరు జర్నలిస్టు వరంగల్ ఆర్ఎంకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. వెంటనే ప్రభుత్వం ఆర్‌టిసి అధికారులకు తగిన సూచనలు చేసి మేడారం జాతర విశిష్టతను ప్రపంచానికి తెలిపే జర్నలిస్టులకు ఇబ్బందులు పెట్టకుండా సదరు కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రిపోర్టర్లు కోరుతున్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

### కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్బంగా రక్త పరీక్షల గది, మందులు పంపణీ గది, ఇన్ పేషెంట్స్ వార్డు, బెడ్లు, వాక్సినేషన్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని, మందులన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్లకు సన్మానం



ప్రజాపక్షం/ఖానాపూర్:జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ధర్మరావుపేట, బాల్‌తండా గ్రామ సర్పంచ్‌లు గ్రామ సీనియర్ సిజిజన్లను ఘనంగా ఆదివారం సన్మానించారు. అనంతరం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి, బిఎల్‌ఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని,ఓటు అత్యంత ప్రాధాన్యతను కల్గి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్వేత,అధ్యాపకులు స్రవంతి,కిషోర్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజం

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని ముదిరాజ్ సంఘం నాయకులు కొత్త ఎల్లం,శ్రీకాంత్ లు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పోన్నాల గ్రామంలో ఆదివారం సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడి పోయిన సభ్యులకు ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానించారు. ఓడిన అభ్యర్థులకు సన్మానాలు నిర్వహించడం పట్ల పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

## 25 నెలల పాలనలో ప్రజలకు మిగిలింది మోసమే

### కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/ నర్సంపేట : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, 25 నెల పాలనలో ప్రజలకు అందాల్సిన హక్కులను బాకీ కార్డులుగా మార్చిందని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం నర్సంపేట పట్టణంలోని 10 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత 420 హామీలపై బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ తక్కళ్ళపల్లి రవిందర్ రావు, 10 వ వార్డు మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాదాసు రవిల ఆధ్వర్యంలో పట్టణ 10వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమాన్ని పంపిణీ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంపై ప్రజలకు వివరించారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, దివ్యాంగులు, ప్రతి వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా బాకీలు పెట్టిందని తెలిపారు. ప్రజల హక్కులను దోచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే నిలదీయాలి. మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎదురుబోయిన రామస్వామి, వలస సత్యనారాయణ, పసునూరి రమేష్, ఎదురుబోయిన నవీన్ కుమార్, జక్కు రవీందర్, పస్తం కృష్ణ, పస్తం రాము, మామిడాల బిక్షపతి, కొలిమెర్ల శ్యాంసుందర్, బండి సుదాకర్, నాగిశెట్టి వినీత్, రాళ్లబండి కార్తీక్, కక్కర్ల నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల పేర్లతో అవార్డులు అభినందనీయం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : పలు రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి పురస్కారాలు ప్రధానం చేయడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సెమినార్ హాల్ లో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమండాక్టర్ వంగాల శాంతిక్రిష్ణ ఆచార్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సినీ కమెడియన్ ఆర్ ఎస్ నంద హాజరయ్యారు. ముందుగా నిర్వాహకులతో కలిసి ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులను గుర్తు చేసుకుంటూ వారి పేరు మీద జాతీయ పురస్కారాలు ప్రధానం చేయడం మంచి పరిణామమని, ఈ సందర్భంగా నిర్వాహకులను కొనియాడారు. రాబోయే కాలంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు వంతు సహకారం సంస్థకు అందిస్తానన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విభిన్న రంగాలలో కృషి చేస్తున్న కళాకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అవార్డులతో బాధ్యత పెరుగుతుందని, అవార్డులు అందుకుంటున్న పురస్కార గ్రహీతలు మరింత భాధ్యతగా పని చేయాలన్నారు. సినీ కమెడియన్ ఆర్ ఎస్ నంద మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతుండడం గర్వ కారణమన్నారు. అతిదుల సమక్షంలో పలువురికి పురస్కారాలు ప్రధానం చేసారు. నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్దన్, జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఆచార్య, జాతీయ కార్యదర్శి డాక్టర్ వంగల మోహన్ రావు,యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు, నాగ మల్లేశ్వరి, అరుణ రెడ్డి, వేముల తిరుపతి రెడ్డి, బాణాల రాజు,జొనగాని యాదగిరి గౌడ్,గద్దం వెంకన్న, తిరుణ హరి నరేందర్,మానుపాటి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారికి మహానంది అవార్డు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:సామాజిక సేవా రంగానికి విశేష కార్యక్రమాలు నిర్వహించిన వరంగల్ పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన సామాజికవేత్త మియపురం శ్రీకాంత్ చారి ప్రతిష్టాత్మక మహానంది అవార్డు అందుకున్నారు. స్వామి వివేకానంద, నేతాజి సుభాష్ చంద్ర బోస్ జయంతి ఉత్సవాల 2026 సందర్భంగా హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విజయధారి ఫౌండేషన్, శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలను ఆదివారం ప్రధానం చేశారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మియపురం శ్రీకాంత్ చారిని మహానంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపకుడు శాంతి కృష్ణ మాట్లాడుతూ కరోనా ముందు నుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రీకాంత్ చారిని అభినందించారు. తెలుగు వెలుగు సాహితి వేదిక నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్, శాంతి కృష్ణ, పొన్నేకంటి శ్రీనివాస్, యూట్యూబ్ స్టార్ ఆర్ ఎస్ నంద తదితరులు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి నుండి వచ్చి హాజరైన పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## సురభి హాస్పిటల్‌లో ఎవి ఫిస్తులా సర్జరీలు

### సిద్దిపేట జిల్లాలోనే మొట్ట మొదటి ఫిస్తులా సర్జరీ హాస్పిటల్..

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:సిద్దిపేట జిల్లాలోనే మొట్ట మొదటగా నలుగురు వ్యక్తులకు ఎవి ఫిస్తులా సర్జరీలు విజయవంతంగా పూర్తి చేయడం చాలా గర్వకారణం అని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోనే సురభిలో మొదటిసారిగా డయాలసిస్ పేషంట్లకు ఎవి ఫిస్తులా సర్జరీలు ఆరోగ్యశ్రీలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లాకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన పేషంట్లు పి నర్సింలు(చింతమడక),ఐలయ్య(చిన్నకోడూర్),సత్తయ్య(ఎనగుర్తి),రాములు(రామంచ)లు డయాలసిస్ చికిత్స నిమిత్తం సురభి హాస్పిటల్‌కు రాగా డాక్టర్ దీప్తి రావు నేతృత్వంలో డాక్టర్లు అశోక్,చంద్రప్రకాష్,యుగేందర్,శ్రీనాథ్‌లు సర్జరీలు నిర్వహించారు. సురభిలో అన్ని రకాల వైద్యసేవలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందిస్తున్నామని,సిద్దిపేట గ్రామీణ ప్రాంతా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ప్రజాపక్షం/రాయపర్తి:మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఆర్ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యారాణి, పాల్గొన్నారు.

## శిలాఫలకాలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



ప్రజాపక్షం/భూపాలపల్లి:భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో, బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మంజూరు చేయించి, శంకుస్థాపన చేసిన హెల్త్ వెల్నెస్ సెంటర్ పనులు పూర్తి అయిన అనంతరం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వేసిన శంకుస్థాపన శిలాఫలకాలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ, ఇవాళ అధికారం లో కి వచ్చిన ప్రభుత్వానికి పనిచేసే తెలివి లేదు, పనిచేసే ఆలోచన లేదు, ప్రజల కోసం ముందుచూపుతో పని చేసే అవగాహన అసలు లేదు. అటువంటి ప్రభుత్వమే ఈ రోజు రాష్ట్రాన్ని నడుపుతోందని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచిన ముఖ్య మంత్రి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటూ మాట్లాడటం వారి కక్ష్యపూరిత రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. అదే విధంగా ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే కూడా అదే బాటలో నడుస్తున్నారని మండిపడ్డారు. ఎందుకంటే ఇద్దరూ గురుశిష్యుల్లా ఒకే ఆలోచనతో, గతంలో జరిగిన అభివృద్ధిని తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈరోజు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి నియోజకవర్గంలో ముందుచూపుతో, ప్రజల అవసరాలు గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాలను ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యే తొలగించి, ఈరోజు మేమే చేశాం అంటూ కొత్త శిలాఫలకా లు వేయడం ఎంత దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇంత నీచాతి నీచమైన చర్యలు ప్రజాస్వామ్యంలో ఎప్పుడూ, ఎక్కడా చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న, 15 సంవత్సరాల క్రితం రమణారెడ్డి తీసుకొచ్చిన జూనియర్ కాలేజీలో, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కాలేజ్ గోడకు శిలాఫలకం వేయడం కూడా హేయమైన చర్యగా పరిగణించారు. అధికారులు, పోలీసులను అడ్డంపెట్టుకుని నేటి ప్రభుత్వం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు గుర్తుంచుకోవాలి ఇబ్బంది పెట్టడం, అభివృద్ధిని చెరిపేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ నాయకుడు కొల్లోజ్ దిలీప్ కుమార్, మాజీ కౌన్సిలర్లు మురళి, పి.నారాయణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొలనుపల్లి గ్రామానికి చెందిన పనికర నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఇదే గ్రామానికి చెందిన తాటికాయల సమ్మయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూల మధు, లేతాకుల రంగారెడ్డి, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, వంగాల నర్సయ్య, తోట నర్సింగం, చిట్యాల వెంకన్న, తోట యోగానందం, పనికర విజయ్, మాచర్ల శ్రీను, సత్తూరి వెంకన్న, పల్లె శ్రీను, మిట్టపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జాకు యత్నం

ఎంబీ రికార్డైన పిల్లర్ల ధ్వంసం.. రూ.2 లక్షలకు విక్రయం* బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆందోళన

సంగెం మండలంలోని కొత్తగూడెంలో ఘటన



**ప్రజాపక్షం /సంగెం:** మండలంలోని కొత్తగూడెం గ్రామంలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంతం చేసేందుకు యత్నించడమే కాకుండా, గతంలో నిర్మించిన పిల్లర్లను ధ్వంసం చేయడం స్థానికంగా కలకలం రేపింది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కట్టడాలను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు, గ్రామస్తులు ఆదివారం డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిందంటే..:**

కొత్తగూడెం గ్రామంలో 2009లో అప్పటి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ మంజూరైంది. అప్పటి సర్పంచ్ వాసం సురేష్‌బాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసం సాంబయ్య, కుల పెద్దల చొరవతో పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్ కోదాటి సమ్మయ్య పిల్లర్ల వరకు నిర్మాణం చేపట్టి, బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేశారు. అప్పటి నుంచి ఆ ప్రదేశంలో పిల్లర్లు అలాగే ఉన్నాయి.

అయితే, కమ్యూనిటీ హాల్ వెనుక వైపు నసుమాన శ్రీనివాస్ అనే వ్యక్తికి భూమి ఉంది. అదును చూసిన శ్రీనివాస్ కుమారుడు శ్రీకాంత్.. ఎవరికీ తెలియకుండా కమ్యూనిటీ హాల్ స్థలాన్ని సిరబోయిన కట్టయ్య అనే వ్యక్తికి రూ.2 లక్షలకు విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే అక్కడ రికార్డుల్లో (ఎంబీ) నమోదైన పిల్లర్లను జేసీబీ సాయంతో పూర్తిగా నేలమట్టం చేశారు.

**అధికారులను వేడుకున్న గ్రామస్తులు**

విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వాసం బిక్షపతి, గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కాపాడాలని, పిల్లర్లను కూల్చివేసిన వ్యక్తిపైనా, జేసీబీ యజమానిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎనబోతుల సదయ్య(ఎల్లయ్య), పోశాల గణేష్, వాసం అఖిల్, సారంగపాణి, డీలర్ సాంబయ్య, అశోక్, రమేష్, ఒర్సు నాగరాజు, పాల సారంగం, శంకరయ్య, వాసం మధు, కుమారస్వామి, వాసం నాగేశ్వర్ రావు, సురయ్య, బక్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర అయిన శ్రీసమ్మక్కసారలమ్మ మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ. 3.70కోట్ల నిధులను విడుదల చేశారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని వరంగల్ కూడలి వద్ద భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకాని బిజెపినాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పర్యాటక, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ. 3.70 కోట్లను 2026 జనవరి 23న విడుదల చేశాయని, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ గార్ల చొరవతో ఈ నిధులు మంజూరయ్యాన్నారు. ఈ నిధులను జాతరలో భక్తులకు అవసరమైన కనీస వసతులు, తాత్కాలిక ఏర్పాట్లు, పారిశుధ్య పనుల కోసం వినియోగించనున్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే గిరిజన సర్క్యూట్ పథకం కింద మేడారం, దాని పరిసర ప్రాంతాల (ములుగు, లక్నవరం, బొగత జలపాతం మొదలైనవి) అభివృద్ధికి సుమారు రూ. 80 కోట్లు వెచ్చించిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, పంజాల శ్రీరామ్, జూలూరి మనీష్ గౌడ్, దుగ్యాల సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ వీరన్న, మల్యాల సాంబమూర్తి, మాజీ ఎంపీటీసీ భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్లపెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమార్, భట్టు మదన్, ముత్యాల శ్రీనివాస్, మాను శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేరు అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, మాటేటి నాగరాజు, బూరుగు సాయిరాజ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం శ్రమ, క్రమశిక్షణే విజయానికి మూలాధారం

జగిత్యాల జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ జి. నర్సింహ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నిరంతరం శ్రమ, క్రమశిక్షణే విజయానికి మూలాధారమని జగిత్యాల జేఎన్‌టియూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ జి. నర్సింహా అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, ఎంటెక్, ఎంబిఏ, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యూయేషన్ డేను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ జి. నర్సింహా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివిన విద్యే జీవితంలో శాశ్వతమైన సంపద అని, గ్రామీణ నేపథ్యం నుంచి ఉన్నత స్థాయికి చేరుకున్న అనేక మంది ప్రొఫెసర్ల జీవితాలు ఇందుకు నిదర్శ మన్నారు. మహారాష్ట్ర చెందిన డాక్టర్ బిఏ టెక్నాలాజికల్ యూనివర్సిటీ డీన్, ఐక్యూఏసి డైరెక్టర్ డాక్టర్ ఎల్ఎస్ సింగ్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామప్రసాద్‌లు మాట్లాడుతూ విద్య అనేది కేవలం డిగ్రీ పొందడానికే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలన్నారు. ప్రారంభ దశలో పరిశోధనల్లో ఎదురైన విఫలతలను అధిగమించి అంతర్జాతీయ గుర్తింపు పొందుతారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బంగారు, వెండి పథకాలతో ఘనంగా అభినందించారు. ఈకార్యక్రమంలో బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సెక్రటరీ డాక్టర్ జి. రాజేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఏ. కీర్తన, కార్యక్రమ కన్వీనర్ అశీష్ లడ్డా, సివిఎస్‌సి కోఆర్డినేటర్ చైతన్య, ఫార్మసి కోఆర్డినేటర్ పి. కవిత, నర్సింగ్ కోఆర్డినేటర్ స్వర్ణలత, ఎంబిఏ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. గోపికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్స్,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి




**ప్రజాపక్షం/ హనుమకొండ:** ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని రంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఓటు హక్కు, ఎన్నికల విధానం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, తదితర అంశాలపై మాట్లాడిన వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. అదేవిధంగా ఎన్నికలు, ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తూ దేశంలోని వివిధ భాషల్లో పాడిన గీతాల వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు యువత అధికారులు డీఈఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కు ర్యాలీగా వచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అన్నారు. ఓటు హక్కు వినియోగం తోనే దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. భారత ఎన్నికల సంఘం దేశంలోని యువత కోసం ప్రత్యేకంగా ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఎన్నికల్లో నైతిక బాధ్యతగా ఓటును వినియోగించుకునే విధంగా హక్కును కల్పిస్తుందన్నారు. దేశంలోని యువ ఓటర్లు.. ఓటర్లు మాత్రమే కాదని దేశ నిర్మాణంలో కీలక భాగస్వామ్యులు అని పేర్కొన్నారు. పౌరుల భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో ఓటు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే తరాల మనుగడ, దేశ అభివృద్ధిని నిర్ణయించేది ఓటు హక్కు అని పేర్కొన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదని, అంతకుమించిన బాధ్యతగా భావించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మనదేశంలో భిన్న భాషలు, కులాలు, మతాలు, సామాజిక పరిస్థితులు ఉన్నా సరే ప్రథమంగా మనము భారతీయులం అని, అందరికీ సమానంగా ఓటు హక్కు లభించిందన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశోధించి మన దేశ రాజ్యాంగాన్ని మహనీయులు రూపొందించారని కానీ ఆశించిన స్థాయిలో ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని అన్నారు.

ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఎలక్షన్ల రోజు అనేది హాలిడే కాదు అని బాధ్యత గల పౌరులుగా ఎన్నికల రోజున ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తప్పనిసరిగా ఓటును వేయాలన్నారు. ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికలలో ఎంతో విలువైన ఓటును డబ్బులు, ఇతర ప్రలోభాలకు లోనై దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. మన రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) జరుగుతుందని అన్నారు. జిల్లాలోనూ 2002 ఓటర్ల జాబితాలోని వివరాలను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా మ్యాపింగ్ చేయనట్లయితే ఆన్లైన్ ద్వారా స్వయంగా చేసుకునే అవకాశం ఉందని, లేకుంటే బిఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ ప్రక్రియ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తక్కువ శాతంగా ఉందని, పరకాల నియోజకవర్గంలో 77 శాతంగా ఉందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో బి ఎల్ వో లు, బి ఎల్ వో సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోల సహకారంతోనే ఓటర్ల జాబితా మెరుగ్గా ఉన్నాయని అందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువ ఓటర్లు, సీనియర్ ఓటర్లతో పాటు బిఎల్వో లు, బి ఎల్ వో సూపర్వైజర్లను, ఏ ఈ ఆర్ వో లు, ఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శాలువాలు, ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కన్నం నారాయణ, డిటిఓ శ్రీనివాస్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి.శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి:సిపిఐ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మృతి చెందిన పెండ్యాల బిక్షపతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ చిన్న వయసులో రైతుగా మారి వ్యవసాయం చేసుకుంటున్న బిక్షపతి విద్యుత్ సిబ్బంది కారణంగా ప్రాణాలు కోల్పోవడానికి కారకులైన విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, సుధాకర్, యాకయ్య, ముసలైయ్య, లింగమూర్తి, నరేష్, ధన్‌రాజ్, శ్రీధర్, వంశీ, రాజు, సాంబరాజు, కనకయ్య, ఎల్లయ్య, ప్రశాంత్, రాజు, పాల్గొన్నారు.

## ఇన్నారెడ్డికి ఎమ్మెల్యే కడియం పరామర్శ



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని సాగరం గ్రామంలో మా ఇల్లు ఆశ్రమం వ్యవస్థాపకులు గాదె ఇన్నారెడ్డి తల్లి థెరిసమ్మ దశదినకర్మ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్ కుమార్తె కల్పన మృతిచెందగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకుని ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని ఇంచార్జి తహశిల్దార్ షాకీర్ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంచార్జి తహశిల్దార్ షాకీర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, స్థానిక పంచాయితి సిబ్బంది కలిసి మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ రవీందర్, ఆర్ఐ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్‌లు విక్రమ్, రవీందర్, జీపీవో శ్రీనివాస్, పంచాయితి కారోబార్ అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సు ప్రయాణం సురక్షితం..

### మేడారం వెళ్లే భక్తులు ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :మేడారం వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ లో మేడారం భక్తుల కోసం ఏర్పాటుచేసిన ఆర్టీసీ స్పెషల్ పాయింట్ ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి మేడారం బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి డిపో నుండి మొత్తం 80 సర్వీసులు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం నాలుగు పాయింట్లు భూపాలపల్లి నుండి 40 బస్సులు, సిరోంచ నుండి 20 బస్సులు, కాటారం నుండి 10 బస్సులు, కాళేశ్వరం నుండి 10 బస్సు సర్వీసులు నడుస్తున్నట్లు తెలిపారు. జాతరకు వెళ్ళే భక్తులు ఆర్టీసీ సేవలు తప్పక సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరకాల భూపాలపల్లి డిపోలు సంయుక్తంగా చిట్యాల, గణపురం, రేగొండలో బస్సు పాయింట్లు ఏర్పాటు చేస్తున్నాయని, మేడారం వెళ్లే భక్తులకు మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని భక్తులు అమ్మవార్లను దర్శించుకుని సురక్షితంగా ఇంటికి చేరాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, భూపాలపల్లి డి పో మేనేజర్ హిందూ, స్థానిక నాయకులు దాట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హంటర్ రోడ్ లోని ఆకృతి అపార్ట్‌మెంట్స్ లో ఏర్పాటు చేసిన అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై 2026 నూతన డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత, భద్రత, పరస్పర సహకారం పెంపొందించడంలో అసోసియేషన్‌ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అపార్ట్మెంట్లలో నివసిస్తే మంచి సౌకర్యాలు లభిస్తాయనే భావన ప్రజల్లో బలంగా నెలకొనాలని అన్నారు. అపార్ట్మెంట్ అంతా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగలు జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో పక్కన నివసించే వారెవరో కూడా తెలియని పరిస్థితి ఉండేదని, అయితే ఇప్పుడు అపార్ట్మెంట్ సంస్కృతి పూర్తిగా మారి అందరూ ఒక కుటుంబంలా కలిసి ప్రతి పండుగను వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఫిజికల్ హెల్త్‌తో పాటు మెంటల్ హెల్త్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆరోగ్యమే నిజమైన సంపదని చెప్పారు. అపార్ట్మెంట్ వాసులు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. అపార్ట్మెంట్లకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి తాను ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా వాటర్ లైన్ వంటి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ట్రెజరర్ రాజ్ కుమార్, అపార్ట్మెంట్ సభ్యులు, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం




### వంగ రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:**యువకులు,విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,సమయపాలన,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామ పరిధిలోని గుట్టల్లో సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీలకు ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సైక్లింగ్ వంటి క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదుగాలని,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి పోటీలు గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కమిటి చైర్మన్ మ్యాక్స్‌వెల్ ట్రావర్,అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాసులు,వెంకట్ నర్సయ్య,మార్క రాందాస్‌గౌడ్,రాజు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండల కేంద్రానికి చెందిన ఆరుట్ల రిక్షా మల్లయ్య ఇటీవల మరణించగాఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## తాగు నీటిని పరిష్కరించిన సర్పంచ్ రమాదేవి

**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామంలో 7వ వార్డులో గత కొద్ది రోజులుగా తాగునీటి చేతిపంపు నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన 4 వ వార్డు మెంబరు సభ్యుడు మ్యాక రవి ఈవిషయాన్ని గ్రామసర్పంచ్ వెన్నం రమాదేవి దృష్టికి తీసుకెల్లగా దీనిపై స్పందించిన సర్పంచ్ తక్షణమే బోరు మరమ్మతులు చేయించారని ఆవార్డు సభ్యుడు మ్యాక రవి తెలిపారు.అలాగే గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారాం ప్రయాణీకులకు ఇబ్బంది కరంగా ఉందని పరిశుభ్రంగా చేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లిలో మినిమేడారం జాతరకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో జరుగబోయే మినిమేడారం సమ్మక్క సారక్క జాతర పనులు పూర్తయ్యాయని ఆలయ వ్యవస్థాపకులు కాలేరు పుష్ప నీల చినబాబు ఆదివారం తెలిపారు.ఈసంధర్భంగావారు మాట్లాడుతూ ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించే జాతరకు వేలాది మంది భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని అమ్మవారి దీవెనలు పొందాలని తెలిపారు జాతరా ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యలు కలుగకుండా సకల వసతులను ఏర్పాటు చేయండం జరింగిందని తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరుతో కాంగ్రెస్ రాజకీయం

### బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్

**ప్రజాపక్షం/కమలాపూర్:**ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం అనే పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమం చేపట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. వికసిత భారత్ జిరాంజీ అనే పేరుతో ఉపాధి హామీలో సవరణలు జరిపిందని, అందులో రామ్ అనే పదం, రాముడంటే కాంగ్రెస్ పార్టీకి నచ్చదని ఆ పదం వినగానే కాంగ్రెస్ పార్టీ ప్రజలను అయోమయానికి గురి చేసి ఉపాధి హామీ పథకాన్ని మొత్తమే కేంద్ర ప్రభుత్వం తీసివేస్తుందని అబద్ధాలు చెప్తున్నారని, దీని పూర్తిగా మేము భారతీయ జనతా పార్టీ పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలను మోసం చేసిన పార్టీ అని, వారు ఇచ్చిన గ్యారంటీలను అమలు పరచకుండా ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ పేరుతోటి అయోమయానికి గురి చేస్తున్నారని, మరికొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా తెలంగాణ ప్రజలు ఈ దేశ ప్రజలు చేస్తారని తెలిపారు.

## సీనియర్ ఓటర్లను సన్మానించిన తహసీల్దారు

**ప్రజాపక్షం/నెక్కొండ:**జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నెక్కొండ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లను సన్మానించిన అనంతరం తహసీల్దారు వేముల రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది సాధారణ హక్కు కాదని, అది దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మనకు లభించిన గొప్ప హక్కుల్లో ఓటు హక్కు అత్యంత విలువైందని, ఈ ఓటు విలువను నేటి తరం తెలుసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్లు అనేక ఎన్నికలను చూశారు. ప్రజాస్వామ్య వికాసాన్ని దగ్గరగా అనుభవించారు. వారు వేసిన ఓటే నేటి పాలనకు పునాది అని, యువత కూడా ఓటు విలువను గుర్తించి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, బాధ్యతాయుతగా ఓటు హక్కును వినియోగించాలని ఒక్క ఓటుతో గ్రామం అభివృద్ధి చెందుతుంది. ఒక్క ఓటుతో పాలకులు మారుతారని, ఒక్క ఓటుతో ప్రజల భవితవ్యమే నిర్ణయించబడుతుంది. అందుకే ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావాలని, ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నెక్కొండ మాజీ ఎంపిపి గోరంట్ల వీరయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, డిప్యూటీ తహసీల్దారు పవన్‌కుమార్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామ పాలనాధికారులు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది, సుధాకర్, నవీన, పాల్గొన్నారు.

## నేడు జనగామకు రానున్న ప్రముఖ గాయకుడు రాం మిర్యాల

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేసిన బతుకమ్మ కుంటలో ఈ నెల 26న సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రముక గాయకుడు రాం మిర్యాల ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. కొత్తగా ప్రారంభమైన బతుకమ్మ కుంటలో నిర్వి, ఏరో విల్లాస్ సంస్థల ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రారంభమయ్యే కార్యక్రమానికి పట్టణ ప్రజలు ఉచితంగా హాజరుకావచ్చని, ఎలాంటి ఫ్రీ లేదని నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకులు సాయంత్రం 5:30 గంటలలోపు చేరుకుని రాం మిర్యాల గానామృతాన్ని ఆస్వాదించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

## నోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీకి శంకుస్థాపన

**ప్రజాపక్షం/జనగామ:** జనగామలో హైధరాబాద్ తరహా నోలోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీకి జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. జనగామ నుండి హైధరాబాద్‌కు వెళ్లే రోడ్డులో బైపాస్‌కు సమీపాన సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో నోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీ ఇళ్ల నిర్మాణం జరుగనుంది. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన సొంత భూమిలో ఈ క్రెడిట్ కమ్యూనిటీని నిర్మాణం చేస్తున్నారు. ప్లాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. తక్కువ ధరలలో ఎక్కువ ప్రయోజనాలు చేకూర్చడంతోపటు జనగామ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా తక్కువ ధరలకు ప్లాట్ల విక్రయాలు జరుగనున్నట్లు ముత్తిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, సిద్ది లింగ,ం యాదగిరిరెడ్డి, దయాకర్‌రెడ్డి, రమేష్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమేష్‌తోపాటు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో జనగామ కుర్రాడి సత్తా

**ప్రజాపక్షం/జనగామ:** మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా స్థాయిలో నిర్వహించిన 18 సంవత్సరాలలోపు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 130 కేజీల విభాగంగా జనగామకు చెందిన యువ క్రీడాకారుడు అద్భుత ప్రదర్శన కనబరిచాడు. జనగామ పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడుత రవి యాదవ్ చిన్న కుమారుడు ఈ పోటీలలో తన ప్రతిభను చాటుతూ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి విజేతగా అవతరించాడు. ఈ విజయం ద్వారా జనగామ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చిన ఈ యువ క్రీడాకారునికి కుటుంబ సభ్యులు,క్రీ డా ప్రోత్సాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాళేశ్వరం ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని సూర్యనారాయణ స్వామి అనుబంధ ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వివిధ పూలమాలలతో ఆకర్షణీయంగా అలంకరించారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని డీఈఓ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ర వి, ఆర్డీవో రాథోడ్ రమేష్, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ హనుమకొండ కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిదని, ప్రతి ఓటు ఎంతో విలువైనదని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా పట్టణాల్లోని ఓటు కలిగిన విద్యార్థులు, యువత ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఓటు అనే ఆయుధాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతిక కళాకారులు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కాజీపేట, హనుమకొండ తహసిల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు దుష్ప్రచారం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కొంతమంది బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం భూపాలపల్లి జిల్లా తరలిపోతుందని చేస్తున్న దుష్ప్రచారాలను భూపాలపల్లి ప్రజలు నమ్మొద్దని, ఒకవేళ జిల్లా తరలిపోతే నేను రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానని, దీనికి ప్రతిపక్ష నాయకుడు సిద్ధమేనా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సవాల్ విసిరారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జిల్లా తరలిపోతుందనే దుష్ప్రచారంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. భూపాలపల్లి మునిసిపాలిటీ అభివృద్ధిపై రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మీకు గుండు సున్నా వేయడం ఖాయమని ఎద్దేవా చేశారు. నేన ఎమ్మెల్యేగా ఉన్న ఈ రెండున్నరేళ్ల కాలంలో చేసిన, చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, శిలాఫలకాలను ధ్వంసం చేయవలసిన అవసరం మాకు లేదని, కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ఉద్దేశంతోనే నిరాధార ప్రచారాలు చేస్తున్నారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తుండటంతోనే, రాజకీయ లబ్ధి కోసం కొందరు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆధారాల్లేని ఆరోపణలను ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని, భూపాలపల్లిని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అబద్ధాలను ప్రచారం చేస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న మీకు భూపాలపల్లి మునిసిపాలిటీలోని 30 వార్డుల ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, దాట్ల శ్రీనివాస్, బీర్తి పృధ్వి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తి పరిరక్షణకు ప్రభుత్వం సహకరించాలి

### గీత పనివారాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరీ తిరుపతి గౌడ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** కల్లుగీత వృత్తి పరిరక్షణకు ప్రభుత్వం సహకరించాలని గీత పనివారాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరీ తిరుపతి గౌడ్ కోరారు. హనుమకొండ ఆదివారం కల్లుగీత వృత్తి పరిరక్షణకు ప్రభుత్వం సహకరించాలని గీత పనివారాల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరీ తిరుపతి అన్నారు. ఆదివారం హనుమకొండ అంబేద్కర్ కూడలిలో గీత పనివారాల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన కల్లుగీత కార్మికుల రాతలు మాత్రం మారడం లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటల్లాగానే అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు గీత వృత్తి అంటేనే కత్తి మీద సాము లాంటిదని తమ కుటుంబ పోషణ కోసం కల్లు గీసే క్రమంలో ఎంతోమంది గీతా కార్మికులు తాటి చెట్టు నుంచి పడి తీవ్ర గాయాలు కావడం చాలామంది చనిపోవడం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. అన్నారు. ప్రభుత్వం అందించే ఎక్స్ గ్రేషియా అందరికీ అందడం లేదని సేఫ్టీ కిటులు గీత కార్మికులకు అందడం లేదని అన్నారు. అర్హులైన గీత కార్మికులు అందరికీ కార్పొరేషన్ ద్వారా రుణాల అందించాలని, తీవ్ర గాయాలైన గీత కార్మికులకు ఐదు లక్షలు ఇవ్వాలని , ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మికులకు వెంటనే 20 లక్షలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గీత కార్మికులు అందరూ ఐక్యమతగా ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గౌడ నాయకులు పట్టాపురం ఏకాంతం గౌడ్, వరంగల్ జిల్లా కార్యదర్శి చిర శ్రీనివాస్ గౌడ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి పల్లె రాజు గౌడ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు తాహసీల్దార్ ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డు




**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తాహసిల్దార్ కు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డును అందుకోనున్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 16 వ నేషనల్ ఓటర్స్ ని సందర్భంగా గూడూరు మండలం తాహసిల్దార్ నాగభవానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మీదిగా ఉత్తమ ఏఈఆర్ఓ ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ తనకు ఉత్తమ ప్రశంస పత్రాన్ని కేటాయించినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నుండి భారీ చేరికలు



**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బిఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని, తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని, ఇప్పుడు ప్రజలు గత పదేళ్ల పాలనను గుర్తుచేసుకుంటున్నారని తెలుపుతూ హామీలు అమలు కాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాలు, వార్డుల్లో తిరిగే పరిస్థితి లేదన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గులాబి జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ధన్నసరి సింగిల్‌విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, మాజీ మండల అధ్యక్షులు గుంజపొడుగు కొమ్మాలు, జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, పాయిరాల శరత్, కొనకటి మహేందర్ రెడ్డి, పోతుల రవికుమార్, సాయిలు, సురేష్, సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

### డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నటువంటి 150 మంది అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పోటీ చేసే ప్రతి వ్యక్తి దగ్గర నుండి దరఖా స్తులు స్వీకరించాలని ఆ దరఖాస్తు లు ఆధారంగా పిసిసి ఆధ్వర్యం లో సర్వే జరుగుతుందని అన్నారు. ఈ సర్వేలో ఎవరైతే ముందు వరుసలో ఉంటారో పార్టీకి అంకిత భావంతో పార్టీ సిదాంతల కు కట్టుబడి కష్టపడి పని చేసిన వ్యక్తులులకే టికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా ఉపాధ్యక్షులు పసునిటి రాజేందర్, వెంకీ యాదవ్, బుర్ర కొమురయ్య, పద్మ, సమ్మయ్య సురేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తాసిల్దార్ మల్లయ్య అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా అల్లాదుర్గంలోని కస్తూర్బా పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ లోని గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీతో చేరుకొని మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది, శక్తివంతమైనదని అందువల్ల ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో భాగస్వాములై దేశానికి మంచి నాయకత్వాన్ని అందించేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఓటుతో ప్రభుత్వాలు తారుమారు అవుతాయని, శక్తివంతమైన మీ ఓటు వజ్రాయుధం అని ఏ ఒక్కరు అవకాశాన్ని వదులుకో రాదని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.డిప్యూటీ తహసిల్దార్ మహేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి, ఆర్ఐ లు స్వర్ణలత, ఫరోజ్, జూనియర్ అసిస్టెంట్ స్వాతి, జిపిఓ లు పాల్గొన్నారు.




## అంత్యక్రియలకు హాజరైన ఆవులరాజిరెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గోమారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రాకేష్‌రెడ్డి నానమ్మ గడ్డం లక్ష్మి (96) అనే వృద్ధురాలు మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆయన వెంట నర్సాపూర్ ఏఎంసీ మాజీ ఛైర్మన్ మాధవరెడ్డి, సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు సుధీర్‌రెడ్డి, వార్డుసభ్యులు కాముని శ్రీనివాస్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ , నాగులూరి వెంకట్‌రెడ్డి, రాజేందర్, సికింద్లాపూర్ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య మిత్ర సేవలను గుర్తించి ప్రమోట్ చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఆరోగ్య మిత్ర సమస్యలను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే పరిష్కరించాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య అన్నారు. ఆదివారం ఏడుపాయల క్షేత్రంలో ఆరోగ్య మిత్రల ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆరోగ్య మిత్రాల సమ్మె సమయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ను వెంటనే కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించి, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్యమిత్రాలకు 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఆరోగ్య మిత్రాలు ఎన్ని సంవత్సరాలుగా చేసిన సేవలను గుర్తించి టీం లీడర్ గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుమన్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు హిమగిరి ప్రసాద్ బ్రహ్మం మహిపాల్ సురేష్, కోటిలింగం యూనియన్ నాయకులు గోలి నాగరాజ్, రత్నం, రవి, రాజు, ఉమ్మడి మెదక్ జిల్లా ఆరోగ్య మిత్రాలు పాల్గొన్నారు.

## వీరశైవ లింగబలిజ మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వీరశైవ లింగబలిజ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొత్తపల్లి లింగప్ప, గౌరవ అధ్యక్షులుగా సూరం గౌర య్య, ఉపాధ్యక్షులుగా చల్లా శంకరప్పను ఎన్నుకున్నారు. అలాగే ప్రధానకార్యదర్శి తీపిరెడ్డి నరేష్, సహాయ కార్యదర్శి సూరం మల్లేషం, కోశాధికారి కాసాని మధు కార్యవర్గ సభ్యులుగా శరణప్ప, భద్రప్ప, ప్రవీణ్, నాగరాజు, సతీష్, రాములు, లింగప్ప, బసవరాజు, రమేష్, విజయ్‌కుమార్, సంగప్ప, ఆంజనేయులు,రాజులను ఎన్నుకున్నారు.

## అల్లీపూర్‌తాటికల్లు తాగితే మస్తు మజా ఉందు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** బ్రతుకుదెరువు కోసమని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం అల్లీపూర్ గ్రామంలోని తాళ్లల్లో తాటికల్లు గీస్తూ గ్రామస్థులతో మేము న్నట్టుగా కలసిపోయి కష్టపడుతున్నారు కరీంనగర్ గౌడన్నలు. ఇక వివరాలలోకి వెళితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రాజన్నపేట నారాయణపూర్ గ్రామాలకు చెందిన కల్లుగీత గౌడన్నలు గత అక్టోబర్ నెలలో అల్లీపూర్ గ్రామానికి వచ్చి తాళ్లలో తాటికల్లు గీతకు పనికి కుదిరారు. ఉదయం 6గంటలకు తాళ్లళ్లకు వెళ్లి కల్లు గీసి మధ్యాహ్నం రెండు గంటలు విశ్రాంతి తీసుకొని 2గంటల నుంచి 6 గంటల వరకు తాళ్లల్లనే కష్టపడుతూ ఇంటికి జీతం పంపుతున్నామని గీతన్నలు తెలిపారు. గ్రామస్థులతో మమేకమై గ్రామస్థులకు మంచి స్వచ్ఛమైన తాటి కల్లును తీసి ఇస్తున్నామని అల్లీపూర్ పరిసర గ్రామాల ప్రజలకు సైతం ఎప్పుడంటే అప్పుడు తాటికల్లును తీసి అందిస్తున్నామని గౌడన్నలు సిరిసిల్ల అరెల్లి మనోహర్‌గౌడ్, కొండ స్వామిగౌడ్, పుల్లయ్యగారి అంజయ్యగౌడ్, అరెల్లి రమేష్‌గౌడ్‌లు తెలిపారు. ప్రభుత్వం గౌడన్నల సమస్యలను పరిష్కరించి గీత వృత్తిపై ఆధారపడిన మాలాంటి గౌడన్నలకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలను అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విషేష స్పందన

**ప్రజాపక్షం/కోహెడ:** మండల పరిధిలోని సిసిపల్లి గ్రామంలో ఆదివారం సర్పంచ్ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయికృష్ణ హస్పిటల్ వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు.సుమారు ఐదు వందల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్ జనగామగా వాణి హైస్కూల్ విద్యార్థిని మనోజ్ఞ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన వాణి హైస్కూల్ మూడవ తరగతి విద్యార్థిని పోతుల మనోజ్ఞ మిస్ జనగామ ఇయర్ ఆఫ్ ది గర్ల్ 2026 అవార్డును సొంతం చేసుకుంది.కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పోటీలలో మనోజ్ఞ క్లాసికల్ డాన్స్, జనరల్ నాలెడ్జ్ విభాగాలలో తన మేధస్సును చాటింది. దీంతో మనోజ్ఞను కలెక్టర్, డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు నమోదుపై తహసిల్దార్ ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఫ్లాకార్డులతో నినాదాలు చేస్తూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, తమ ఓటు ద్వారానే సుపరిపాలన సాధ్యమవుతుందని తహసిల్దార్ అన్నారు.

## నేడు జనగామకు రానున్న ప్రముఖ గాయకుడు రాం మిర్యాల

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేసిన బతుకమ్మ కుంటలో ఈ నెల 26న సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముక గాయకుడు రాం మిర్యాల ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. కొత్తగా ప్రారంభమైన బతుకమ్మ కుంటలో నిర్వి, ఏరో విల్లాస్ సంస్థల ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రారంభమయ్యే కార్యక్రమానికి పట్టణ ప్రజలు ఉచితంగా హాజరుకావచ్చుని, ఎలాంటి ఫ్రీ లేదని నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకులు సాయంత్రం 5:30 గంటలలోపు చేరుకుని రాం మిర్యాల గానామృతాన్ని ఆస్వాదించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

## ఎగ్ కార్డులు పంపిణీ చేసిన దయాకర్‌రావు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** స్వయం ఉపాధి కోసం చూసే వారికి ఆసరాగా నెక్ సహకారంతో అందిచిన ఎగ్ కార్డులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం మండల కేంద్రంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఈసీసీ చైర్‌పర్సన్ అనురాధ దేశాయ్‌ని సంప్రదించడంతో వెంటనే స్పందించి నియోజకవర్గం మొత్తంగా సుమారు 110 ఎగ్ కార్డులు అందజేయనున్నట్లు చెప్పారని ఈ పంపిణీలో భాంగానే పాలకుర్తిలో 25 ఎగ్ కార్డులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌ను వీక్షించిన సిద్దార్థ విద్యాలయం విద్యార్థులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని సిద్దార్థ విద్యాలయ విద్యార్థులు, యాజమాన్యం ఢిల్లీ టూర్‌లో భాగంగా ఆదివారం పార్లమెంట్‌ను వీక్షించి అక్కడున్న చుట్టు పక్కల చూడదగిన అందమైన ప్రాంతాలు స్వయంగా వీక్షించి ఆనందంతో పులకించిపోయారు. దీనిలో భాగంగా పార్లమెంట్ రెండు సభలను వారు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రారంభమైన తిరుమల స్వామి బ్రహ్మోత్సవాలు

దర్శించుకున్న ఎమ్మెల్యే, డిఎస్‌పి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** చల్మెడ తిరుమలనాథ స్వామి ఆలయం వద్ద బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో క్యూలో నిలబడ్డారు. మూడు రోజులపాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. ఎడ్లబండ్ల ఊరేగింపు, స్వామివారి పల్లకి సేవ, కళ్యాణం కార్యక్రమాలు నిర్వహించారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వయంభుగా వెలిసిన శ్రీ తిరుమలనాథ స్వామిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. స్థానిక ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాజా రమేష్, చౌదరీ సుప్రభాతరావు, దేశెట్టి సిద్ధ రాములు, రాంగా రాధా కిషన్, వెంకట్ గౌడ్, శ్యామల మహేశ్, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## రేగోడ్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం

**ప్రజాపక్షం/రేగోడ్ :** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భగా రేగోడ్ లో తాసిల్దార్ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భగా పలువురు మాట్లాతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగే ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్ట రశరణప్ప ఎస్సై పోచయ్య మాజీ ఎంపిటిసి నరసింహులు మాజీ కోప్షన్ చోటు మియా మాజీ ఎంపీటీసీ నర్సింలు తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం

-తహసీల్దార్ కమలాద్రి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఓటు హక్కు అనేది వజ్రాయుధం అని మండల తహశీల్దార్ కమలాద్రి అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన శివ్వంపేటలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీఒక్కరు ఓటును వినియోగించుకోవాలని, 18ఏళ్లు నిండిన ప్రతీఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొని వారి ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశ్, డిప్యూటి తహశీల్దార్ షఫియోద్దిన్, నాయకులు పోచాగౌడ్, ఏఎస్ఐ సాయిలు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## నోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీకి శంకుస్థాపన

**ప్రజాపక్షం/జనగామ:** జనగామలో హైధరాబాద్ తరహా నోలోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీకి జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. జనగామ నుండి హైధరాబాద్‌కు వెళ్లే రోడ్డులో బైపాస్‌కు సమీపాన సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో నోమాలయ గ్రేటెడ్ కమ్యూనిటీ ఇళ్ల నిర్మాణం జరుగనుంది. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన సొంత భూమిలో ఈ క్రెడిట్ కమ్యూనిటీని నిర్మాణం చేస్తున్నారు. ప్లాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. తక్కువ ధరలలో ఎక్కువ ప్రయోజనాలు చేకూర్చడంతోపాటు జనగామ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా తక్కువ ధరలకు ప్లాట్ల విక్రయాలు జరుగనున్నట్లు ముత్తిరెడ్డి తెలిపారు. సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, సిద్ది లింగం, యాదగిరిరెడ్డి, దయాకర్‌రెడ్డి, రమేష్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, సోమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.